# సంతృప్తి

పి. వసుంధర రాజగోపాలరావు



'లక్ష్మి—లక్ష్మి'—

తలుపులపై దబదబమంటూ కొడుతూ మూర్తి తలుపు సందుగుండా లోపలికి చూశేడు.

అప్పుడే స్నానంచేసి వస్తోందిగాబోలు—భార్య లక్ష్మి పరిగెత్తుకుంటూ వస్తోంది.

బయట రౌద్రాకారాన్ని ధరించి, ఆరేళ్లబాబు నెత్తుకొని కోపంగా చూస్తోన్న భర్తను చూడగానే జరుగబోయేదేమిటోనని గుండె గుభేలుమంది లక్ష్మికి.

'ఏమే—పిలుస్తుంటే చెవులు వినబడ్డం లేదూ? వాడిచేతికి నా అద్దాన్ని ఎవడు ఇమ్మన్నాడు? చూడు—పగులగొట్టి చేతి వేళ్లంతా ఎలా కోసుకొన్నాడో? మాట్లాడవేం? దరిద్రపు మొహమా! చెప్పు—ఎందుకు వాడికిచ్చేవో చెప్పు?'—

సమాధానం రాకపోయేసరికి చెంపను ఛెళ్లుమనిపించేడు మూర్తి. టపాటపా రాలిపడ్డాయి కన్నీళ్లు తల్లిని. కొట్టేసరికి బాబు భయపడి వాళ్ళను వదిలి అమ్మవద్దకు వెళ్లేడు.

'ఛీ! ఛీ! నిజంగా నీవు శనిదేవతవు! కట్టుకొన్నదానికి అనుభవించలేక చస్తున్నాను.' అంటూ చీదరించుకుంటూ కూరల సంచి బజాలున క్రింద పడవేసి వెనక్కి తిరిగి వెళ్లిపోయేడు మూర్తి.

సంచినుండి క్రిందబడ్డ కాయలన్నీ యేరి సంచిలోయెత్తి, యేడుస్తున్న బాబును సముదాయించలేక వంటయింటిలోకి దారి తీసింది లక్ష్మి. కళ్లు బైర్లు కమ్మి దారి కనిపించక, గోడకు నుదురు కొట్టుకుంది.

మనస్సుబాధగా మూల్గింది. దైవము కూడా తనను చిన్నచూపు చూస్తున్నాడు.'

తను కాపరానికొచ్చి పదేళ్లు గావొస్తోంది. ఇంతవరకు తిట్ల వర్షాన్ని ఓపిగ్గా సహించిందిగాని చేతితాకిడి లేకపోయింది. కాని అది యివేళతో పూర్తయింది.

గోడకానుకొని వంకాయలు సంచినుండి క్రుమ్మరించింది. ఒళ్లో బాబు తూగుతున్నాడు.

మెల్లిగా లేచి బాబును ఉయ్యాల్లోవేసి పడుకోబెట్టింది.

ఎదురుగా పగిలిన అద్దపుముక్కలో తన మతిమరుపుకు తగిన శాస్త్రి జరిగిందంటూ తన ప్రతిబింబం ఉయ్యాల ఊచినప్పుడెల్లా కన్పిస్తూంది. నిజంగా తన మతిమరుపు వల్లనే దెబ్బలు తినవలసి వచ్చింది.

ఎన్నోమార్లు భర్త తనను హెచ్చరిస్తూనే వుంటాడు. ఆ అద్దము తన ప్రాణ సమానమని, యెప్పటికీకూడా తన అద్దాన్ని తాకవద్దనీనూ.

'ఛ! వెధవ మతిమరుపు వలననే జీవితాన్ని నరకం చేసికొంటున్నాను.'—పొయ్యి నుండి ఏదో పడిన శబ్దము వినిపించి లోపలికి పోయింది.

అన్నపుగిన్నె ఒరిగి ఆరిపోయిందిపొయ్యి. ఆపుకోలేని యేడుపొచ్చింది లక్ష్మికి. ఉదయాన్నే యెవరిమొహం చూశానో—ఒకటే యేడుపయింది తన పాలిటికి—అనుకొంటూ తిన్నగా వంట కానిచ్చింది లక్ష్మి.

బాబు నిద్రలోనే వున్నాడు. మంచం వాల్చి మేను వాల్చింది లక్ష్మి. ఎదురుగా శ్రీ 'వేంకటేశ్వరుడు' చిరునవ్వుతో అభయ హస్తాన్ని చూపిస్తున్నట్టుగా కన్పించింది

### గ మ ని క


ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోవే రాయాలి. —సం॥



## తెల్లమచ్చలు

"స్వేత్ర మోచన్" ఆయుర్వేద ఔషధాన్ని వాడిన, మచ్చలరంగు మూడు దినములలో మారగలదు. వేలకొలది ప్రజలు దీనిని గొప్పగా కొనియాడి యున్నారు. ప్రచారం కొరకు ఒక పీసా మందు ఉచితంగా పంపుతాము. వెంటనే వ్రాయండి.

Indra Ayurved Bhavan(13)
P. O. Katri Sarai (Gaya)



## తెల్లవెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. "Palitari" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్లవెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవానిని నల్లవిగామార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-

Sri Krishna Chandra Vaidya
(APH) P.O. Katrisarai (Gaya)


# సంతృప్తి

లక్ష్మికి. నిజమే. తనలాంటి అభాగ్యులకు ఆ అభయ హస్తం యెంతో బలాన్నియిస్తుంది మరి.

ప్రక్కన అద్దంలేక పోవటంతో పటం ప్రక్కన బోసిగా కన్పించింది. అక్కడున్న అద్దం నిమిషంలో పగిలిపోయింది తన మతిమరుపు మూలాన. తనెంతో జాగ్రత్తగా వుండాలనుకొన్నా పాడు మతిమరుపు తనను తిట్టిస్తోంది భర్తచేత.

'లక్ష్మి'—పిలుస్తున్న శబ్దం. ఆలోచనలోనుండి తేరుకొని గబగబా తలుపు తీసింది. నవ్వుతూ ప్రక్కింటి సుశీల కన్పించింది.

'లక్ష్మి'—అదేం అట్లావుంది మొహం? ఓ! మరిచా. అద్దం బాబు చేతిలో పట్టుకొని గోడకు కొడుతోంటే చప్పున తీసికోబోయేను. జారి పగిలిపోయింది. అప్పుడే చెప్దామనుకొన్నా. ఇంతలో మీ శ్రీవారొచ్చేశారు. వెళ్ళిపోయాను.

ఇంతకూ మీ శ్రీవారి మొహంచూస్తే నాకు చాలా భయమేసిందిగాని, మరి నీకు దెబ్బలుకూడా ప్రాప్తమైనట్లుంది గదూ!'

కంట్లో నీరు కనుపరచకుండా వ్రేళ్లతో నలుసు తీసుకొంటున్నట్లుగా నిలబడింది లక్ష్మి. సరేగాని వంట—భోజనం అన్ని తీరిగ్గా ముగించుకొచ్చినట్లున్నావే —అంటూ సంభాషణ మార్చింది లక్ష్మి.

'ఆ నావంటకేం నిమిషంలో వండి ఆయనకై కాచుకోకుండా భోంచేసి తాంబూలోత్సవాన్ని కూడా కానిచ్చే'నంటూ సుశీల హాయిగా నవ్వేసింది.

వాకిట్లో చెప్పులశబ్దం — మూర్తి తలొంచుకొస్తున్నాడు. నే మళ్లీ వస్తానంటూ సుశీల వెళ్ళిపోయింది.

భోజనాలు మౌనంగా ముగించారిద్దరు. వెంటనే మూర్తి ఆఫీసుకు వెళ్ళిపోయేడు.

కొద్దిసేపు మంచపుదిమ్మెనానుకొని కన్నుమూసిందో లేదో యెవరో గట్టిగా పిలుస్తున్నట్లు వులిక్కిపడి లేచింది.

బయటి తలుపు తీసింది. భర్తమొహం చిటమట మండుతోంది.

లోపలికి అడుగుపెట్టి మూర్తిబట్టలు మార్చుకొని దొడ్లోకి వెళ్ళిపోయేడు.

త్వర త్వరగా తాను అనుసరించి ఆర్పిన బొగ్గులను కుంపట్లోవేసి నిప్పు రాజేసింది. మనస్సులో భర్త తిట్టిన తిట్లు సుళ్ళు తిరిగిన పడవలా ప్రయాణం చేస్తున్నాయి. భగవంతుడు మతిమరుపునంతా నాకే అంటగట్టినట్లున్నాడు.

ఇక యిప్పుడు యింకెన్ని బూతులు భరించాలో మరి, తలుపు గొడుతున్న శబ్దం వినరాలేని నిద్ర వచ్చేసింది కన్నుమూసిన కాసేపటిలో! మధ్యాహ్నం నిద్ర అలవాటు చేసికోకూడదని వూరికే అన్నారా పెద్దలు.

కాఫీలు పూర్తయ్యాక తిట్టవలసిన వన్నీ తిట్టి, జాగ్రత్తగా వుండమంటూ సలహాలిచ్చి మరీ వెళ్ళిపోయేడు మూర్తి.

ఆకాశమంతా నల్లని దట్టని మేఘాలతో నిండివుంది.

భారీవర్షాలుకురిసే సూచనలు కన్పిస్తున్నాయి.

బాబులేచి తలుపుతీస్తుంటే ప్రక్కింటి సుశీల యివేళ కెప్పుడో రోజు విధిగా వచ్చి బాబు నాడించేదే? ఎందుకు రాలేదో మరి? అనుకొంటూ వాకిట్లో నిలబడి తొంగి చూచింది. ప్రక్కింటి తలుపులు తాళం వేసివుంది.

టక్కున జ్ఞప్తికివచ్చి తనవెధవ మతిమరుపును మరొక్కసారి తిట్టుకుంది. నిన్ననే సుశీల చెప్పగా వినింది, యిక తనకు బాబు నెత్తుకొనేందుకు టైముండదని, తాను ప్రక్కవీధిలో నీళ్ళు చేదవేసేందుకుగాను యింజనీరుగారింటిలో కుదిరినానని చెబితే వూగొట్టి మళ్లీ మరచిపోయింది.

క్రమంగా చీకట్లు క్రమ్ముకొంది. రోడ్డు నిర్మానుష్యంగా వుంది. వురుములు, మెరుపులు యెక్కువయ్యాయి.

కుక్క యెక్కడో వికృతంగా మొరిగింది. బాబుకు అన్నంపెట్టి భర్తకై యెదురుచూస్తూ కూర్చుంది లక్ష్మి.

బాబును వొళ్లో పడుకోబెట్టి వాడు పలికే ముద్దుపలుకులు వింటూ హాయిగా నవ్వుకొంది లక్ష్మి. బాబే లేకపోతే తానొక్కతే బిక్కుబిక్కుమంటూ తలుపులు బిడాయించుకొని కూర్చొనవలసి వచ్చేది. కష్టాలన్ని వాడి చిన్నారిమొహాన్ని చూస్తూ మరచి పోగలుగుతోంది. కాని అప్పటి పరిస్థితులెలా వుండేవో మరి?

'ఒకవేళ భర్త తనను ఆదరంగా చూసేవాడేమో ఏం? ఎందుకు వుండకూడదు. పెళ్ళైన కొత్తల్లో తనమ యెంతో

ప్రేమగా చూసుకోవే వాడుగదా?' మన స్సులో ఆలోచనలు లల్లిబిల్లిగా అల్లు కొంటున్నాయి లక్ష్మికి.

బయట వర్షపుహోరు యెక్కువైంది. వంటయింటి మూలలో ఒక్రపక్క టపటప చినుకుల శబ్దం వినిపిస్తోంది.

వర్షం—పాడువర్షం — వర్షమంటేనే మొదటినుండీ ఒకే చిరాకు లక్ష్మికి. వర్ష మంటే తనకెందుకో భయం. వర్షం తన జీవితములో యేదో అపశకునంలా సింగపడి పోయింది. బహుశ పరిస్థితులలాటింటివే కావచ్చు.

పెద్దవర్షంలో యిల్లుకూలి, తనతల్లి చనిపోయిందట. వర్షాకాలములోనే తను పుట్టింది, వివాహము, బాబు పుట్టడం, అన్నీ వర్షాకాలంలోనే విచిత్రంగా జరిగి పోయేయి.

వివాహమంటే జ్ఞాపకానికొచ్చింది లక్ష్మికి. కుంభవృష్టితో వివాహ సంబ రాలు సరిగ్గా జరపలేపోవటంతో వియ్యపు వాళ్లతో తిట్టించుకోవాల్సి వచ్చింది.

ఆ సమయములో తన తండ్రికి, యేదో సర్ది చెప్పివేసి మామగారిని శాంతింప చేశేడు తనభర్త. నిజంగా అప్పట్లో తన భర్త మంచితనమునకెంతో సంతోషిం చింది. కాని యిప్పుడిలా మారడానికి కారణం ?

కారణమంటే మనస్సుకొచ్చింది లక్ష్మికి 'అద్ద మెందుకిచ్చావు బాబు చేతికి ? కార ణాము చెప్పవేం ?' అంటూ భర్త యెదు రుగా నిలదీసి అడుగుతున్నట్లుగా కన్పిం చింది లక్ష్మికి. సమాధానం రాకపోయేసరికి రేగిపోయి నోటికొచ్చిన బూతులతో తనను తిడుతున్నట్లనిపించి వులిక్కిపడింది.

అంతా చీకటిమయం. సన్నగా కోడి గ్రుడ్డులాంపు గోడకొక ప్రక్కగా తగిలించి వుంది. కొద్దిగా వెలుతురును పెద్దదిగా చేద్దామని అనుకొని, మరల భర్తవచ్చే వేళయిపోదని వూరుకొంది లక్ష్మి.

దీప మెప్పుడుకూడా పెద్దదిగా వుంచ కూడదని భర్త ఆజ్ఞను మరచిపోలేదు తను. ఎప్పటికప్పుడు తను మతిమరుపు లేకుండా ప్రవర్తిస్తున్నా, తిట్లుమాత్రం తనను వదలటంలేదు.

ఉదయం జరిగినదంతా సినిమారీళ్లలా తిరిగిపోతోంది లక్ష్మిమనస్సు.

సినిమాలంటే మళ్లీ జ్ఞప్తికొచ్చిం దామెకు. తాను సినిమా మొహంచూచి సుమారు ఆరేళ్లు దాటిందని. తన పెళ్లైయిన కొత్తల్లో, బాబు పుట్టక ముందు కాబోలు, 'సతీ సక్కుబాయి' సినిమా చూచింది. అబ్బో! అందులో ఆ మహాతల్లి అనుభవించిన కష్టాలలో తన కష్టాలెపాటివి ?

మొన్న మాంచిసినిమా ఆడుతుందని రమ్మని బలవంత పరిచింది సుశీల. కాని తాను వెళ్లలేకపోయింది. ఆ డబ్బులు ఆ రోజు కూరలు కొనవచ్చుననుకొని మాను కొంది. 'సతీ సుమతి' సినిమా పేరని చెప్పింది సుశీల. సుమతి అందులో చాలా కష్టాలుపడి, చివరికి భర్తను తిరిగి బ్రతికించుకొందట. చూడాలని చాలాసార్లు అనిపించినా భర్త యేమంటాడోనని వూరు కొంది తను. కాని సుశీల ? నిజంగా అదృష్టవంతురాలు.

స్వతంత్రంగా కావలసిన సినిమాలు జల్సాలు చేస్తుంది.

ప్రక్కింటి తలుపులు దబదబా బాదు తోన్న శబ్దం వినవచ్చి తలుపులవైపు చూచింది మూసివున్నాయి.

'సుశీలా ! సుశీలా '! సుశీలభర్త పిలు స్తున్నాడు బిగ్గరగా. 'ఇంత చీకట్లో పడి చావకపోతే, పెద్దగా వెలిగించేందుకు నీ అబ్బసొమ్మ ఖర్చయిపోతుందని భయంగా వుందేమే ? ఛీ ! 'లంకుదానా'. మాట, పలుకు, మంచి, మర్యాద మంటగలిసిన నీకు మొగుడంటే లక్ష్యముంటేగా !'

'అబ్బబ్బ! ఏమిటావెధవ వాగుడు? బాగా త్రాగొచ్చి, నన్ను చంపుతారేం? కూరలుబాగా లేవంటే దానికి నేనేంచేసేది?' చేసేది సక్రమంగా చేసేదిలేక, నన్నే తిడుతున్నావే-అంతవరకొచ్చిందే నీప్రతాపం. నీతోకాపరం వెలగబెట్టేందుకన్నా ఒంట రిగా వుంటేనే యెంతోహాయిగా వుంటుంది నాకు—చావు నీయిష్ట మొచ్చినట్లు వెధవ ముండా' అంటూ వళ్లుము గిరవాటేసిన చప్పుడు, వెంటనే 'అమ్మా' అనే పెద్ద అరుపు వినవచ్చాయి లక్ష్మికి.

పాపం బాగాత్రాగి కొట్టాడు కాబోలు. సుశీలకదేం క్రొత్తగాదు. లెక్కపెట్టేది కూడాకాదు. తనకేమొ ఆయనెంత తిట్టినా, కొట్టినా అన్నానికి రాకపోతే తల్లడిల్లి పోతుంది. భర్తఅంటే జ్ఞాపకానికొచ్చింది లక్ష్మికి. అతనింతవరకు భోంచేయలేదని.

ఎక్కడైనా భోంచేస్తారులే అనుకొనేం దుకు ఆస్కారమేలేదు. ఛస్తే బయట భోజనంమాత్రం చేయరని.


కానికూడా వృధాగా ఖర్చుచేయరు. అందుకే రెండు సంసారాలు ఒక విధంగా యీడ్చుకొస్తున్నారు.


భర్తమీద మొదటిసారిగా జాలివేసింది లక్ష్మికి. తన సంసారాని కెలాంటి లోటు లేకుండా తెచ్చివేస్తాడు.

వీపుమీద దోమకుట్టింది. వెంటనే చేయి వీపుమీదికి మళ్లింది. సరిగ్గా మెడ క్రింద చినిగివుంది.


రేపైన కుట్టుకోవాలి. జాకెట్అంటే మొన్నసుశీలకొన్నజాకెట్గుడ్డ జ్ఞప్తికొచ్చింది లక్ష్మికి. తన భర్తమాత్రం ప్రతి పండు గకు మేలిరకంగుడ్డ కాకపోయినా తగినంత నాజూకుగుడ్డలే తీసిస్తూనే వున్నాడుగా.

పైగా సుశీల భర్తమాదిరి త్రాగేది





ప్రఖ్యాత కెమిస్టులు మరియు డ్రగ్గిస్టు లందరి వద్ద లభించును.
Advt. Permitted under G.O. MS. No. 1121




# సంతృప్తి

జూదమూడే వెధవ గుణాలేవీ లేనివాడు.

ముఖ్యంగా తన మతిమరుపు, అజాగ్రత్త వలననే ఆయన తనను తిట్టిపోస్తుంటాడు గాని తనే అతనితో సరిగ్గా సర్దుకుపోవటం లేదు.

తెల తెల వారుతుంటే మెలకువవచ్చింది లక్ష్మికి. లేచి గబుక్కున తలుపుతీసింది. భర్తరానిమాట గుర్తుకొచ్చింది. ఆ అవునన్నట్లు గుర్తుకొచ్చిం దిప్పటికి. రాత్రి పొరుగూరికి వెళుతున్నట్లు చెప్పాడుగా, తనే మతిమరుపు వలన పట్టించుకోలేదు.

దీపావళి సరిగ్గా రెండురోజులుంది. 'ఏమి పండుగలో—ఈ పాడు పండుగలతో తల తిరిగిపోతోంది. బాగా డబ్బున్నవాళ్లకే తప్ప, తమలాంటి వాళ్లకెందుకో మరి!' అనుకొంది లక్ష్మి.

రోజూ అనుకొంటున్న దీపావళి పండుగ రానే వచ్చింది. అనుకోకుండానే తనకు చీర జాకెట్టు తీసుకురానే వచ్చేడు మూర్తి.

సాయంసమయం. సన్నగా చీకట్లు క్రమ్ముకొంటున్నాయి.

బాబు చేతిలోని విష్ణుచక్రాన్ని తాను జాగ్రత్తగా పట్టుకొని అంటిస్తున్నాడు మూర్తి. మరొక చేతిలో కాకరవత్తి మిరుమిట్లతో వెలిగిపోతోంది.

ఎదురింటిలో పిల్లలు చిచ్చుబుడ్లు ఐదింటిని వరుసగా వెలిగిస్తున్నారు.

సరిగ్గా అప్పుడే బయటికి అడుగు బెట్టిన లక్ష్మి, మిరుమిట్లు గొలుపుతున్న వెలుగులో భర్తమొహాన్నిచూచి ఆశ్చర్యపోయి నిలబడింది.

ప్రశాంతంగా చిరునవ్వు లొలికిస్తూ, అనంతకోటి ప్రాణులకు దివ్యదర్శన మిస్తున్న 'శ్రీ వెంకటేశ్వరుడి' మోముతో అభయహస్త మిస్తున్నట్లుగా కనిపించేడు లక్ష్మికి.

'సుశీలకంటే తనే నయం. పండుగ రోజైనా హాయిగా గడుపుతున్నాను.

'నాకీ సంతృప్తి, సంతోషాలు చాలు భగవాన్' — ఇంకేమీ నినుకోరను.' అనుకొంటూ అప్రయత్నంగా చేతులు జోడించిన లక్ష్మినిమాచి, అప్పుడే అటు తిరిగిన మూర్తి తెల్లబోయేడు, అర్థంకాక.